# సంక్షేమానికి మరింత భరోసా

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాలతో ప్రకటించిన మేనిఫెస్టో నవశకానికి నాందిగా అన్ని వర్గాల సంక్షేమానికి మరింత భరోసాగా నిలుస్తోంది. ఎక్కడా ప్రజాకర్షణ జోలికి పోకుండా ప్రజలకు అవసరమైన పథకాలు, ఆచరణ సాధ్యమైన పథకాలనే మేనిఫెస్టోలో ప్రకటించారు. రాష్ట్ర బడ్జెట్‌ను, సంపద సృష్టిని దృష్టిలో పెట్టుకుని బడుగు బలహీన వర్గాలకు మంచి చేయాలనే సంకల్పం మేనిఫెస్టోలో స్పష్టంగా కనిపిస్తుంది. ఎక్కడా అతిశయం, అబద్ధాలు, ఆచరణ సాధ్యం కానీ హామీలు గుప్పించలేదు. మేనిఫెస్టో పేదలకు బతుకుపై భరోసా కల్పించేలా ఉంది. జగన్‌పై ప్రజల్లో మరింత నమ్మకాన్ని పెంచేలా ఉంది. సంక్షేమంతో పాటు అభివృద్ధిని జోడు గుర్రాల సవారీలా మేనిఫెస్టో ఉందని అభిప్రాయం వ్యక్తమైంది. అధికారం కోసం చంద్రబాబులా ఆచరణ సాధ్యం కాని అబద్ధాలు, అడ్డమైన హామీలను ఇవ్వలేదు. గత మేనిఫెస్టోలో డ్వాక్రా రుణమాఫీకి చేసిన ఖర్చును ఈ దఫా సంక్షేమ పథకాలకు ఇచ్చే మొత్తాన్ని పెంచి ఇస్తున్నారు. ఈ ఎన్నికల్లో రైతు రుణమాఫీ ఉంటుందని భావించిన రైతాంగానికి కొంత నిరాశ వ్యక్తపరిచినప్పటికీ, వ్యవసాయం ద్వారా రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయనే ధీమాను రైతులు వ్యక్తపరుస్తున్నారు.

– సాక్షినెట్‌వర్క్



### చేయగలిగిందే చెప్పాడు



రాష్ట్ర ముఖ్యమంత్రిగా పేదలకు ఏం చేయగలం, ఎంత వరకు చేయగలం, సంక్షేమంతో పాటు అభివృద్ధిని కూడా ఎలా ముందుకు తీసుకువెళ్లాలనే అన్నీ అంశాలు పరిగణలోకి తీసుకుని మేనిఫెస్టో ప్రకటించినట్లుగా ఉంది. జగన్ ఏం చేయగలదో అంత వరకూ మాత్రమే మేనిఫెస్టోలో ప్రకటించారు. రాష్ట్ర పరిస్థితి బాగుంటే మేనిఫెస్టోలో లేని పథకాలు అమలు చేస్తారు. గత మేనిఫెస్టోలో లేని చాలా పథకాలు అమలు చేసి చూపించాడు కదా.

– మహేష్, కావలి

### భరోసా కల్పించే మేనిఫెస్టో ఇది



వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో పేదలకు బతుకుపై భరోసా కల్పించేలా ఉంది. ఎక్కడా అతిశయం, అబద్ధాలు, ఆచరణ సాధ్యం కానీ హామీలు గుప్పించలేదు. ఈ మేనిఫెస్టో జగన్‌పై ప్రజల్లో మరింత నమ్మకాన్ని పెంచింది. యువతకు స్కిల్‌డెవలప్‌మెంట్ కోసం జిల్లాకో కేంద్రం ప్రకటించడం కూడా చాలా బాగుంది. చంద్రబాబులాగా గ్యారెంటీలు, వారెంటీలు అంటూ అబద్ధాలు వల్లించలేదు.

– రఫీ, కావలి

### జగనన్న మేనిఫెస్టోపై నమ్మకముంది



జగనన్న ప్రకటించిన మేనిఫెస్టోపై పూర్తి నమ్మకముంది. ఎందుకంటే గత 2019లోని మేనిఫెస్టోలో 99 శాతం మేరకు హామీలు జగనన్న అమలు చేశారు. గతంలో మాదిరిగా అమ్మఒడి, పింఛన్ల పెంపు, సంక్షేమ పథకాల కొనసాగింపు, ఈబీసీ నేస్తం, వైఎస్సార్ చేయూత, సున్నా వడ్డీ రుణాల వంటివివి జగనన్న చెబితే తప్పకుండా చేస్తాడు. జగనన్నది నిజమైన మేనిఫెస్టో అని పూర్తిగా నమ్ముతున్నాను.

– సుజాత, సీతారామపురం

### ప్రతి పథకం పేదల కోసమే



వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో పేదల జీవితాల్లో వెలుగులు నింపనుంది. ఎక్కడా ప్రజాకర్షణ జోలికి పోకుండా ప్రజలకు అవసరమైన పథకాలు, ఆచరణ సాధ్యమైన పథకాలనే మేనిఫెస్టోలో ప్రకటించారు. గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలకు సంబంధించి ఇచ్చే మొత్తాలను ఏటా పెంచుకుంటూ తీసుకెళ్తున్నారు. జగన్ చెబితే చేస్తాడనే నమ్మకం ఉంది. చంద్రబాబు ఎన్ని హామీలిచ్చినా ఒక్కటీ చేయడు.

– రమేష్, బిట్రగుంట

### వాస్తవిక మేనిఫెస్టో ఇది



వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో వాస్తవాలకు దగ్గరగా, ఆచరణయోగ్యంగా ఉంది. రాష్ట్ర బడ్జెట్‌ను, సంపద సృష్టిని దృష్టిలో పెట్టుకుని బడుగు బలహీన వర్గాలకు మంచి చేయాలనే సంకల్పం మేనిఫెస్టోలో స్పష్టంగా కనిపిస్తుంది. గత మేనిఫెస్టోలో డ్వాక్రా రుణాలు మాఫీ చేశారు. ఇప్పుడు ఆ నిధులను కొనసాగే పథకాలకు పెంచి ఇవ్వడం ద్వారా భర్తీ చేస్తున్నారు. చంద్రబాబులా ఆచరణ సాధ్యం కాని హామీలను గుప్పించలేదు. సంక్షేమ పథకాలకు ఆర్థిక సాయం రెట్టింపు చేయడం వల్ల అక్కచెల్లెమ్మలు మరింత ఆర్థిక సాధికారత సాధిస్తారు.

– శైలజ, అల్లూరు

### ఆటోవాళ్లకు ఆసరాగా ప్రభుత్వం



నాకు సొంత ఆటో ఉంది. వైఎస్సార్ వాహనమిత్ర ద్వారా ఏటా రూ.10 వేలు చొప్పున మూడేళ్లు రూ.30 వేలు అందింది. ఈ పథకాన్ని రెట్టింపు చేయడం ద్వారా మరో ఐదేళ్ల పాటు రూ.లక్ష వరకు లబ్ధి చేకూరుతుంది. ప్రమాదవశాత్తు మరణించిన వారికి ఉచితంగా రూ.10 లక్షలు బీమా కల్పిండడం సంతోషకరం. వాహనాలు కొనుగోలు చేయడానికి ఆరు శాతం వడ్డీకే రూ.3 లక్షల వరకు బ్యాంకు లోను అందేలా కొత్త మేనిఫెస్టోలో పేర్కొనడం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఆటోలు, క్యాబ్‌లకే కాకుండా టిప్పర్లు, లారీలు నడిపే యజమానులైన డ్రైవర్లకు పథకం వర్తింపు సంతోషం.

– బి.బ్రహ్మానందరెడ్డి, లింగసపాళెం, కొండాపురం మండలం

### జగనన్న విద్యాదీవెన వల్లే బిడ్డల్ని చదివించుకోగలిగాం



సీఎం జగనన్న పెట్టిన జగనన్న విద్యాదీవెన, వసతిదీవెన పథకాల వల్ల బిడ్డల్ని చదివించుకోగలిగాం. మా కుమార్తె నాలుగేళ్ల బీటెక్‌కు రూ.1.60 లక్షలు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద వచ్చింది. నా కుమారుడు బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. అతనికి ఫీజు రీయింబర్స్‌మెంట్ వస్తుంది. ఇబ్బంది లేకుండా బిడ్డల్ని చదివించుకోగలుగుతున్నాం. నాలుగు విడతలుగా నాకు వైఎస్సార్ ఆసరా లభించింది.

– ఎం.లక్ష్మి, దుత్తలూరు

### ధీమాగా వ్యవసాయం



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన రైతుభరోసా పథకం నాలుగు విడతల్లో రూ.54 వేలు రైతుభరోసా నగదు అందింది. పెట్టుబడి సాయంతో ధీమాగా వ్యవసాయం చేయగలుగుతున్నాం. నా భార్య పేరు మీద కాపు నేస్తం రూ.60 వేలు అందాయి. 2024 వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోలో రైతుభరోసా పథకాన్ని రూ.13,500 నుంచి రూ.16 వేలకు కాపు నేస్తాన్ని రూ.60 వేల నుంచి రూ.1,20 లక్షలకు పెంచడం ఎంతో ఆనందంగా ఉంది.

– పేరిశెట్టి వెంకటరత్నం, సిద్ధనకొండూరు, కలిగిరి.

### అమ్మఒడి ఎంతగానో ఉపయోగపడింది



2019 ఎన్నికల మేనిఫెస్టోలో జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నాకు అమ్మఒడి ద్వారా రూ.60 వేలు లబ్ధి చేకూరింది. ప్రస్తుతం మేనిఫెస్టోలో కూడా అమ్మఒడి పథకాన్ని కొనసాగించడమే కాకుండా అదనంగా మరో రూ.2 వేలు పెంచడం ద్వారా మరో మూడేళ్ల పాటు మా కుటుంబానికి అమ్మఒడి నగదు అందుతుంది. ఆసరా ద్వారా కూడా రూ. లక్ష రూపాయల వరకు లబ్ధి పొందాం.

– పైడిమల్ల రాధ, చాకలికొండ, వింజమూరు మండలం

## క్లుప్తంగా

### కప్పరాళ్లతిప్పలో 200 మంది చేరిక



బిట్రగుంట: కప్పరాళ్లతిప్పలో కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ప్రతాప్ కుమార్ రెడ్డి

బిట్రగుంట: బోగోలు మండలం కప్పరాళ్లతిప్పలో టీడీపీ గట్టి షాక్ తగిలింది. సుమారు 200 మందికి పైగా టీడీపీ సానుభూతిపరులు, కార్యకర్తలు శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. గ్రామంలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డిని కలిసి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కావలి ఎమ్మెల్యేగా ప్రతాప్ కుమార్‌రెడ్డి అందిస్తున్న సేవలకు ఆకర్షితమై పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. పార్టీలో చేరిన వారిని ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, సర్పంచ్ పందిపాటి అనిత, మండల ఎలక్షన్ కన్వీనర్ రామచంద్ర కిషోర్‌బాబు, మండల యువత అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు, నాయకులు మేకల సాల్మన్‌రాజు, ఆకుల డేవిడ్‌పాల్, చల్లా జోషి పాల్గొన్నారు.

### మత్స్యకార యువత వైఎస్సార్‌సీపీలో చేరిక



మత్స్యకార యువతను వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే

కావలి: కావలి మండలంలోని తుమ్మలపెంట పంచాయతీ కొత్తసత్రం గ్రామంలో టీడీపీకి చెందిన 50 మంది మత్స్యకార యువత శనివారం వైఎస్సార్‌సీపీలోకి చెరారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వారికి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ నేతలు రాజయ్య, పరుశురామ్, మల్లికార్జున ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన జాలయ్య, సురేష్, రాజు, శ్రీకాంత్, నాగబాబు, శ్రీకృష్ణ, యశ్వంత్, షఫీ, పవన్, గౌతమ్, భరత్ పలువురు టీడీపీ కార్యకర్తలు ప్రతాప్‌కుమార్ రెడ్డి సమక్షంలో పార్టీలోకి చేరారు.

### ఆనెమడుగులో టీడీపీ ఖాళీ



ఆనెమడుగు యువతకు పార్టీ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆకర్షితులై వైఎస్సార్‌సీపీ పార్టీలోకి చేరికలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ఆనెమడుగు పంచాయతీలోని మెండిదిన్నెపాళెం ఆకుతోట గిరిజన కాలనీ టీడీపీకి చెందిన 50 మంది యువత టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో శనివారం ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. ఆయన పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆనెమడుగు పంచాయతీలో టీడీపీ దాదాపుగా ఖాళీ అయిపోయింది. కార్యక్రమంలో మాధవ్, వేణు, శ్రీకాంత్, మహశ్రీ, ఆదిత్య, సురేష్, మణికిషోర్, లోకేష్, కార్తీక్, సందీప్, పోలయ్య, పొట్టిబాబు, శివయ్య, రాంబాబు, హరికృష్ణ, శివ, శ్రీను పాల్గొన్నారు.

### పలువురు మత్స్యకారులు వైఎస్సార్‌సీపీలో చేరిక



విజయసాయిరెడ్డి, బీద మస్తాన్‌రావు సమక్షంలో పార్టీలో చేరిన మత్స్యకారులు

కావలి: మత్స్యకార కుటుంబాలకు చరిత్రలో ఏ ప్రభుత్వం అందించని విధంగా సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్న వైఎస్సార్‌సీపీ విజయం కోసం పనిచేస్తామంటూ తుమ్మలపెంటకు చెందిన టీడీపీ క్రియాశీలక మత్స్యకార నాయకులు శనివారం నెల్లూరుతో ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి, రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీ నాయకులు వారికి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ గెలుపు కోసం పని చేయడానికి సిద్ధపడిన వారికి ఏ కష్టం వచ్చినా అండగా నిలబడతామని విజయసాయిరెడ్డి హామీ ఇచ్చారు.

### రైలు ఢీకొని జింక మృతి

బిట్రగుంట: బిట్రగుంట రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తుతెలియని రైలు ఢీకొని జింక మృతి చెందిన ఘటన శనివారం జరిగింది. కొత్తూరు సమీపంలోని అటవీ ప్రాంతంలో సంచరించే జింకలు వేసవి తీవ్రత దృష్ట్యా తాగునీటి కోసం రైల్వేట్రాక్ పరిసరాల్లో సంచరిస్తుంటాయి. ఈ క్రమంలో రైలు పట్టాలు దాటి అవతలి వైపు వెళ్తున్న జింకను రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. జింక కళేబరానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం ఖననం చేశారు.

# వైఎస్సార్‌సీపీతోనే మహర్దశ

- జువ్వలదిన్నె హార్బర్‌తో పాటు రైల్వే ప్రాజెక్టులకు అవకాశం
- పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు
- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



బిట్రగుంట: తిప్పలో నృత్యాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న యువత

బిట్రగుంట: బోగోలు మండలానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే మహర్దశ సాధ్యమని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి అన్నారు. బిట్రగుంట రైల్వే పరంగా అభివృద్ధి చెందాలన్నా, తీర ప్రాంతలో హార్బర్ అనుబంధ పరిశ్రమల ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఏర్పడాలన్నా మే 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కప్పరాళ్ల తిప్ప, అల్లిమడుగు సంగం, తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చొరవతోనే రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె హార్బర్ సాధ్యమయ్యాయన్నారు. ఎన్నికలు పూర్తయిన తర్వాత పోర్టు, హార్బర్ అనుబంధ పరిశ్రమలు ప్రారంభమవుతాయని తెలిపారు. జువ్వలదిన్నె వద్ద హార్బర్‌తో పాటు ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్‌లు, ఇతర పరిశ్రమలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా ఫ్యాన్ గుర్తుపై పోటీ చేస్తున్న వేణుంబాక విజయసాయిరెడ్డికి కేంద్ర విభాగాలతో సత్సంబంధాలు ఉన్నాయని, రైల్వే ప్రగతిని వేగవంతం చేసే దిశగా విజయసాయిరెడ్డి ఇప్పటికే మాట కూడా ఇచ్చినట్లు తెలిపారు. కావలి ఎమ్మెల్యేగా తాను, ఎంపీగా విజయసాయిరెడ్డి బోగోలు మండల అభివృద్ధికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి కావలి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

#### ఘన స్వాగతం పలికిన ప్రజలు

ఎన్నికల ప్రచారంలో భాగంగా తిప్ప, అల్లిమడుగు సంఘంలో పర్యటించిన ఎమ్మెల్యేకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా పూల వర్షం కురిపించి జైజగన్ నినాదాలతో హోరెత్తించారు. కప్పరాళ్లతిప్పలో స్థానిక యువత ' ఇచ్చిన మాట తప్పితే ఓటు వేయొద్దని చెప్పిన దమ్మున్నోడే జగనూ..' అనే పాటకు నృత్యాలు వేస్తూ ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. పార్టీ జెండాలు చేతబట్టి యువత వేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



కప్పరాళ్లతిప్పలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి

## మేకపాటి కుటుంబంతోనే ఉదయగిరి అభివృద్ధి



- రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

ఉదయగిరి: జిల్లాలో బాగా వెనుకబడిన ఉదయగిరి ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలంటే మేకపాటి కుటుంబానికి అండగా నిలిచి అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డిని మంచి మెజార్టీతో గెలిపించాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య కోరారు. ఉదయగిరిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వి.విజయసాయిరెడ్డి, ఉదయగిరి అభ్యర్థిగా బరిలో ఉన్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఇద్దరూ ముఖ్యమంత్రికి అతి సన్నిహితులని, వీరిని గెలిపిస్తే ఈ ప్రాంతానికి అవసరమైన నీళ్లు, నిధులు పుష్కలంగా సాధించి అభివృద్ధి చేస్తారన్నారు. మేకపాటి కుటుంబం అంటే రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒక బ్రాండ్ అని, వారిని ఆదరిస్తే వారి ద్వారా ఈ ప్రాంతానికి విరివిగా పరిశ్రమలు తెచ్చుకోవచ్చని, తద్వారా నిరుద్యోగ సమస్య పరిష్కరించుకోవచ్చన్నారు. విజయసాయిరెడ్డి ఢిల్లీ స్థాయిలో మంచి పలుకుబడి ఉన్న వ్యక్తని, ఆయన ఈ ప్రాంతంలో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. రాష్ట్రంలో సీఎంగా జగన్ మోహన్‌రెడ్డి బీసీ, ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలన్నా, పేదలకు న్యాయం జరగాలన్నా రెండోసారి జగన్‌ను సీఎంగా చేసుకోవాలని కోరారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన మాట నిలబెట్టుకోవడం ఆయన నైజమని, చంద్రబాబు మోసం చేయడమే ఆయన అజెండా అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలకు మేలుచేసే జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండాలని కోరారు. దేశంలో ఏ సీఎం కూడా బీసీ, ఎస్సీ, ఎస్టీలకు సామాజికంగా, రాజకీయంగా జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చినంత ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో టీడీపీ, ఎల్లో మీడియా చెప్పే అబద్ధాలకు, ప్రలోభాలకు లొంగకుండా పేదల పక్షాన పని చేస్తే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ మోది రామాంజనేయులు, బీసీ నాయకుడు అల్లూరురాజు, ఎంపీటీసీ సుభాని, రామరాజు, తదితరులున్నారు.

# సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపిద్దాం

- మేకపాటి రాజగోపాల్‌రెడ్డి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

ఉదయగిరి: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఐదేళ్లుగా రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలన అందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాలని వైఎస్సార్‌సీపీ ఉదయగిరి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని బిజ్జంపల్లి, లింగమనేనిపల్లి, అన్నంపల్లి, తదితర మూలపల్లెల్లో శనివారం మేకపాటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలకు విచ్చేసిన రాజగోపాల్‌రెడ్డికి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. గజమాలలు, శాలువాలతో సత్కరించారు. రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి నెల్లూరు ఎంపీగా వి.విజయసాయిరెడ్డిని, ఉదయగిరి ఎమ్మెల్యేగా తనను మంచి మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఉదయగిరి ప్రాంతానికి సాగు, తాగునీరు రావాలన్నా, నిరుద్యోగ సమస్య తీరాలన్నా, పరిశ్రమలు రావాలన్నా వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలని కోరారు. ఉదయగిరి నియోజకవర్గంలో మూడు జాతీయ రహదారులు తీసుకొచ్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు 2019 ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోలో 99 శాతం అమలుచేసి దానిని కొనసాగిస్తూ మరిన్ని ప్రయోజనాలు కల్పిస్తూ సీఎం విడుదల చేసిన మేనిఫెస్టో ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కల్లబొల్లి వాగ్దానాలు, అబద్ధపు ప్రచారాలతో చంద్రబాబు అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్నాడని, ప్రజలు జాగ్రత్తగా వ్యవహరించి తమ విలువైన ఓటును వినియోగించుకోవాలని కోరారు. ప్రస్తుతం అమలుజరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ముందుకు సాగాలన్నా, పేద ప్రజలకు న్యాయం జరగాలన్నా రెండోసారి జగనన్నను సీఎంగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జి.ఓబుల్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు కె.రమణారెడ్డి, స్థానిక నేతలు మూలె వినయ్‌రెడ్డి, ఎండీ సలీం, తదతరులున్నారు.

# వైఎస్సార్‌సీపీతోనే సామాజిక న్యాయం

దుత్తలూరు: వైఎస్సార్‌సీపీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని దళిత క్రైస్తవ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఎలీషాకుమార్ కలివెల తెలిపారు. శనివారం దుత్తలూరులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చిన చరిత్ర లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏది చేయగలడో అదే చెబుతాడని, చెప్పిందే చేసి తీరుతాడని తెలిపారు. అందువల్లే ప్రజల్లో ఆయనపట్ల ఎనలేని అభిమానం ఉందన్నారు. తిరిగి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మేకపాటి కుటుంబం కొన్ని దశాబ్దాలుగా నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ఎంతో కృషిచేసిందన్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, ఎంపీగా పోటీచేస్తున్న విజయసాయిరెడ్డిని ఓట్లేసి గెలిపిస్తే ఈ నియోజకవర్గం మరింత అభివృద్ధిచెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు తాతపూడి బేబిసురేఖ, పలువురు క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## దుర్గాన్ని సందర్శించిన ఎన్నికల వ్యయ పరిశీలకుడు



రంగనాయకులస్వామి ఆలయాన్ని పరిశీలిస్తున్న రామ్‌కుమార్ గౌతమ్

ఉదయగిరి: చరిత్రాత్మక ప్రదేశమైన ఉదయగిరి దుర్గాన్ని శనివారం సార్వత్రిక ఎన్నికల వ్యయ పరిశీలకుడు రామ్‌కుమార్ గౌతమ్ అటవీ శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. ఆయన చిన్నమసీదు, కొండపై ఉన్న రాజులపాటి కట్టడాలు సందర్శించడంతో పాటు దుర్గం ప్రాంతాల్లో నుంచి వస్తున్న కోనేటిని పరిశీలించి రుచి చూశారు. ఉదయగిరిలోని రంగనాయకులస్వామి ఆలయాన్ని సందర్శించారు. అటవీ రేంజ్ అధికారి తుమ్మల ఉమామహేశ్వరరెడ్డిని దుర్గం చరిత్రతో పాటు కోనేటిలోని ఔషధ గుణాల గురించి అడిగి తెలుసుకున్నారు.

## నేడు మేకపాటి విజయ సంకల్పయాత్ర

సీతారామపురం: మండలంలోని బసినేనిపల్లి పంచాయతీ సంజీవరెడ్డినగర్, పడమటి రొంపిదొడ్ల, బసినేనిపల్లి, ఏసీనగర్, కొయ్యలపాడు గ్రామాల్లో ఆదివారం ఉదయం 7.30 గంటల నుంచి ఉదయగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి విజయ సంకల్ప యాత్ర నిర్వహిస్తారని పార్టీ మండల కన్వీనరు చింతంరెడ్డి సుబ్బారెడ్డి శనివారం తెలిపారు. మండలంలోని ఎంపీటీసీలు, జెడ్పీటీసీ, సర్పంచ్‌లు, సచివాలయాల కన్వీనర్లు, సొసైటీ అధ్యక్షులు, డైరెక్టర్లు, అనుబంధ సంఘాల నాయకులు, అన్ని గ్రామాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# గిరిజనుడిపై టీడీపీ నేతల దాష్టీకం

- ప్రచారానికి రాలేదని తలుపునకు కరెంటు పెట్టిన వైనం
- హతమార్చడానికి యత్నించారంటూ ఆందోళన



ఇనుప రేకు తలుపునకు కరెంట్ వైర్లు పెట్టిన దృశ్యం

కావలి: దగదర్తి మండలం కాట్రాయపాడులో టీడీపీ నాయకుల దారుణమైన దాష్టీకం వెలుగు చూసింది. టీడీపీ ప్రచారానికి రాలేదనే కోపంతో గిరిజనకాలనీలో వీరంగం సృష్టించడంతో పాటు ఓ గిరిజనుడి ఇంటి తలుపునకు కరెంట్ పెట్టిన ఘటన శనివారం రాత్రి జరిగింది. ఏకంగా ఆ కుటుంబాన్నే హతమార్చడానికి స్థానిక టీడీపీ నాయకులు తెగబడ్డారంటూ వైఎస్సార్‌సీపీ వర్గీయులు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికుల కథనం మేరకు.. కాట్రాయపాడు ఎస్టీ కాలనీ మొత్తం వైఎస్సార్‌సీపీకి మద్దతుగా ఉంది. స్థానిక గిరిజనులకు పింఛన్లు, ఇతర పథకాల రూపంలో ప్రభుత్వం అండగా నిలబడడంతో కాలనీ వాసులంతా పార్టీకి సానుభూతి పరులుగా ఉన్నారు. ఈ క్రమంలో ఆ గ్రామానికి చెందిన టీడీపీ నేత వర్ధినేని మాలకొండయ్య టీడీపీ ప్రచారం కోసం గిరిజనులను పిలిచారు. దీంతో ఒక గిరిజనుడు నిరాకరించడంతో ఆగ్రహానికి గురైన సదరు నేత గిరిజనులను బూతులు తిడుతూ కాలనీలో వీరంగం సృష్టించాడు. అనంతరం కాలనీలోనే ఉన్న బోరు కరెంటు వైర్లు తీసేసి విద్యుత్ షాక్ కొట్టేలా పక్కన ఉన్న ఓ ఇంటి గేటుకు పెట్టాడు. పొరపాటు గిరిజనుల పిల్లలు గేటును ముట్టుకున్నా తీవ్ర ప్రమాదం జరిగేది. ఈ విషయం గుర్తించిన గిరిజనులు గ్రామస్తులకు తెలియజేయడంతో విషయం వెలుగు చూసింది. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టి గిరిజనులను హతమార్చాలనుకున్న టీడీపీ నాయకుడిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## పతి కోసం సతి.. మామ కోసం కోడలు



వింజమూరులో ఓట్లు అభ్యర్థిస్తున్న శ్రీదేవమ్మ



జలదంకిలో అవ్వా నీ ఓటు ఫ్యానుకే వేయాలని కోరుతున్న శ్రేయారెడ్డి

వింజమూరు(ఉదయగిరి): ఉదయగిరి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి ఓట్లేయాలని కోరుతూ శనివారం అభ్యర్థి సతీమణి శ్రీదేవమ్మ వింజమూరులో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. జలదంకిలో మామను గెలిపించాలని కోరుతూ కోడలు మేకపాటి శ్రేయారెడ్డి ప్రచారం నిర్వహించారు.

క్లుప్తంగా

## నేడు చేజర్ల మండలంలో ఎన్నికల ప్రచారం

**చేజర్ల:** ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదివారం చేజర్ల మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం సాయంత్రం తిమ్మాయపాళెం, ఉలవపల్లి, పుట్టుపల్లి, ఓబులాయపల్లి, కొండలరాయుడు కండ్రిక, పాతపాడు గ్రామాల్లో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ఆలయంలో అగ్నిప్రమాదం

**చేజర్ల:** మండల కేంద్రమైన చేజర్లలోని నువ్వుల గల్లం సెంటర్‌లో ఉన్న అంకమ్మతల్లి ఆలయంలో శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించిందని శనివారం స్థానికులు తెలిపారు. ఆలయంలో వెలిగించిన నూనె దీపం వల్లనో.. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగానో ఈ అగ్నిప్రమాదం జరిగి ఉండవచ్చని స్థానికులు భావిస్తున్నారు. ఈ అగ్నిప్రమాదంలో ఆలయం లోపల అమ్మవారి పంచలోహ ఆభరణాలు, అమ్మవారికి అలంకరించిన దుస్తులు అగ్నికి ఆహుతి అయ్యాయని తెలిపారు. సుమారు రూ.లక్ష వరకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులకు ఎలాంటి సమాచారం లేదు.

## వలంటీర్ల రాజీనామా

**చేజర్ల:** మండలంలో ఇద్దరు వలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. టీకేపాడుకు చెందిన ఇద్దరు వలంటీర్లు తమ రాజీనామా పత్రాలను చేజర్లలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఎస్‌కే కరిముల్లాకు అందజేశారు.

## పాలిసెట్‌కు 82 శాతం విద్యార్థులు హాజరు

**ఆత్మకూరు:** పాలిసెట్‌కు 82 శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ వెంకట రమణారెడ్డి తెలిపారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాల్లో పాలిసెట్ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించినట్లు తెలిపారు. మొత్తం 473 మంది విద్యార్థులకు గాను 391 మంది హాజరైనట్లు తెలిపారు.

## దుర్గాన్ని సందర్శించిన ఎన్నికల వ్యయ పరిశీలకుడు



రంగనాయకులస్వామి ఆలయాన్ని పరిశీలిస్తున్న రామ్‌కుమార్ గౌతమ్

**ఉదయగిరి:** చరిత్రాత్మక ప్రదేశమైన ఉదయగిరి దుర్గాన్ని శనివారం సార్వత్రిక ఎన్నికల వ్యయ పరిశీలకుడు రామ్‌కుమార్ గౌతమ్ అటవీ శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. ఆయన చిన్నమసీదు, కొండపై ఉన్న రాజులపాటి కట్టడాలు సందర్శించడంతో పాటు దుర్గం ప్రాంతాల్లో నుంచి వస్తున్న కోనేటిని పరిశీలించి రుచి చూశారు. ఉదయగిరిలోని రంగనాయకుల స్వామి ఆలయాన్ని సందర్శించారు. అటవీ రేంజ్ అధికారి తుమ్మల ఉమామహేశ్వరరెడ్డిని దుర్గం చరిత్రతో పాటు కోనేటిలోని ఔషధ గుణాల గురించి అడిగి తెలుసుకున్నారు.

## బాలుడి అదృశ్యం



అనిల్‌కుమార్ (ఫైల్)

**విడవలూరు :** విడవలూరులోని ముసలారెడ్డి గుంత వద్ద పీరిగల అనిల్‌కుమార్(8) అనే బాలుడు అదృశ్యమైనట్లు ఎస్సై రాజా శనివారం తెలిపారు. పోలీసుల వివరాల మేరకు.. కాకినాడకు చెందిన పీరిగల సునీల్ తన భార్య, కుమారుడితో కలిసి బాతులు మేపుకుంటూ ముసలారెడ్డి గుంత సమీపంలో పొలాల వద్ద ఉంటున్నారు. ఈనెల 22వ తేదీన బాతుల వద్ద ఉన్న బాలుడు ఉన్నట్లుండి కనిపించలేదు. చుట్టుపక్కల గాలించినా ఫలితం లేకపోవడంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. బాలుడి ఆచూకీ తెలిస్తే 90329 14581, 94407 96326 నంబర్లను సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.

## వెంకటేశ్వర్లుకు డాక్టరేట్



వెంకటేశ్వర్లు

**వెంకటాచలం :** దగదర్తి మండలం తిమ్మారెడ్డిపాళేనికి చెందిన వర్ది వెంకటేశ్వర్లుకు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం(వీఎస్‌యూ) ఈనెల 25వ తేదీన డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వీఎస్‌యూ పరీక్షల నిర్వహణాధికారిణి డాక్టర్ మధుమతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీఎస్‌యూలో మెరైన్ విభాగం ప్రొఫెసర్ సీహెచ్ వెంకట్రాయులు పర్యవేక్షణలో బయో అక్యుములేషన్ ఆఫ్ టాక్సిక్ మెటల్స్ అండ్ మెటల్లోతియోనిన్స్ ఇన్ సెలక్టడ్ మెరైన్ ఫిషెస్ ఆఫ్ నెల్లూరు కోస్ట్ ఇన్ సౌత్ కోస్టల్ ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై పరిశోధనాత్మక గ్రంథాన్ని సమర్పించారు. దీంతో వెంకటేశ్వర్లుకు వీఎస్‌యూ డాక్టరేట్ ప్రదానం చేసింది.

# రాష్ట్రంలో బీసీలకు పెద్దపీట

- సామాజిక న్యాయానికి రోల్‌మోడల్‌గా ఆంధ్రప్రదేశ్
- రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



పాల్గొన్న పలు మండలాల బీసీలు



మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు

**ఆత్మకూరు:** వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో బీసీలకు పెద్దపీట వేసిందని, సామాజిక న్యాయానికి ఆంధ్రప్రదేశ్ రోల్‌మోడల్‌గా నిలుస్తోందని రాజ్యసభ సభ్యుడు, బీసీ నాయకుడు బీద మస్తాన్‌రావు అన్నారు. ఆత్మకూరు పట్టణంలోని శ్రీధర్ గార్డెన్స్‌లో శనివారం స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో బీసీ సంఘాల జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డితో కలిసి నిర్వహించిన బీసీల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడేళ్ల క్రితమే పార్లమెంటులో బీసీల రిజర్వేషన్ల బిల్లు ప్రతిపాదించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తమను ప్రోత్సహించారని తెలిపారు. అనంతరం రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీసీలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారని గుర్తుచేశారు. బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను కేటాయించాలని కేంద్రానికి ప్రతిపాదించింది వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డేనని తెలిపారు. రూ.2 లక్షల కోట్లతో బీసీల కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని కేంద్రానికి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు లేఖ ఇచ్చామన్నారు. రాష్ట్రంలో 54 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఆయా వర్గాలకు మేలు జరిగేలా సీఎం కృషి చేస్తున్నారన్నారు. 11 రాజ్యసభ స్థానాల్లో 5 మంది బీసీలకు స్థానం కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ముస్లిం మైనార్టీకి ఎమ్మెల్యే సీటు కేటాయించగానే రాద్ధాంతం చేసి పార్టీలో నుంచి వెళ్లిపోయారని తెలిపారు. అయితే రాజ్యసభ సభ్యుడిగా పదవీకాలం ఇంకా ఉన్నా త్యాగం చేసి వైఎస్సార్‌సీపీ తరఫున నెల్లూరు ఎంపీగా పోటీ చేస్తున్న వేణుంబాక విజయసాయిరెడ్డి ఘన విజయం సాధిస్తారని తెలిపారు. రాష్ట్రంలో బీసీలు మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలననే కోరుకుంటున్నారని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు.

**బీసీలు అంటే బ్యాక్‌బోన్**

ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ బీసీలు అంటే బ్యాక్‌బోన్ (వెన్నెముక) లాంటి వారని, వారికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. ముఖ్యంగా సచివాలయ వ్యవస్థ ద్వారా ఎందరో బీసీ యువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. ఇటీవల పలువురు ప్రలోభాలకు గురై పార్టీని వీడారని, అయినా వచ్చిన నష్టమేమీలేదని తెలిపారు. అసలైన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలే తమ వెంట నడుస్తున్నారని తెలిపారు. ఏడాది కాలంలో ఆత్మకూరుకు రూ.60 కోట్ల నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేయించడంతోపాటు ఏడీఎఫ్ ద్వారా పలు అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గానికి ప్రత్యేక మేనిఫెస్టో రూపొందించి ఆ మేరకు అభివృద్ధి చేస్తారన్నారు. కార్యక్రమంలో బీసీ నాయకులు దేవరాల సుబ్రహ్మణ్యం, జెడ్పీటీసీ సభ్యుడు పీర్ల పార్థసారథి, బీసీ నాయకులు డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, యువ నాయకుడు మురళీకృష్ణయాదవ్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, ఎంపీపీలు పెయ్యల సంపూర్ణమ్మ, లక్ష్మీదేవి, గంగవరపు శ్రీనివాసులునాయుడు, దేవసహాయం, సయ్యద్ జమీర్, కొండా వెంకటేశ్వర్లు, కలాం తదితరులు పాల్గొన్నారు.

### బీసీలకు సముచిత స్థానం



మాట్లాడుతున్న రాజమోహన్‌రెడ్డి

మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి మాట్లాడుతూ బీసీలకు సముచిత స్థానం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వారంతా మద్దతుగా నిలవాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జనరల్ స్థానాల్లోనూ బీసీలను పోటీ చేయించి గెలిపించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లోనూ బీసీలకు అధిక సీట్లు కేటాయించిన పార్టీ వైఎస్సార్‌సీపీయేనని తెలిపారు. నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గం నుంచి వి.విజయసాయిరెడ్డి, ఆత్మకూరు, ఉదయగిరి అసెంబ్లీ స్థానాల నుంచి మేకపాటి విక్రమ్‌రెడ్డి, మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పోటీ చేస్తున్నారని, వారిని అత్యధిక మెజారిటీతో గెలిపించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

## రైలు ఢీకొని జింక మృతి

**బిట్రగుంట:** బిట్రగుంట రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తుతెలియని రైలు ఢీకొని జింక మృతి చెందిన ఘటన శనివారం జరిగింది. కొత్తూరు సమీపంలోని అటవీ ప్రాంతంలో సంచరించే జింకలు వేసవి తీవ్రత దృష్ట్యా తాగునీటి కోసం రైల్వేట్రాక్ పరిసరాల్లో సంచరిస్తుంటాయి. ఈ క్రమంలో రైలు పట్టాలు దాటి అవతలి వైపు వెళ్తున్న జింకను రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. జింక కళేబరానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం ఖననం చేశారు.

## బేల్దారి కూలీ మృతి

**నెల్లూరు(క్రైమ్):** భవన నిర్మాణ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు మిద్దెపై నుంచి జారిపడి గుర్తుతెలియని బేల్దారి కూలీ(65) మృతి చెందిన ఘటన చంద్రమౌళినగర్‌లో శనివారం చోటుచేసుకుంది. వివరాలు..నగరానికి చెందిన టీ శ్రీనివాస్ బేల్దారి మేస్త్రీ. ఆయన చంద్రమౌళినగర్ ఆరోవీధిలో నూతన భవన నిర్మాణ పనులు చేస్తున్నారు. శనివారం కరెంటాఫీసు సెంటర్ వద్ద నుంచి బేల్దారి కూలీలను తీసుకెళ్లారు. అందులో ఓ కూలీ ప్రమాదవశాత్తు మిద్దెపై నుంచి జారిపడడంతో తీవ్రగాయాలయ్యాయి. సదరు వ్యక్తిని సహచర కూలీలు చికిత్స నిమిత్తం జీజీహెచ్‌కు తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందారని నిర్ధారించారు. ఈ మేరకు వేదాయపాళెం పోలీసులకు సమాచారం అందడంతో ఆస్పత్రికి చేరుకుని మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. మృతుడి వివరాల కోసం కరెంటాఫీస్ సెంటర్ పరిసర ప్రాంతాల్లో ఆరాతీసినా తెలియరాలేదు. మృతుడి వివరాలు తెలిసిన వారు 94407 96304, 94407 96309 నంబర్లను సంప్రదించాలని ఇన్‌స్పెక్టర్ పీవీ నారాయణ కోరారు.

# చెప్పాడంటే.. చేస్తాడంతే

- మరింత సంక్షేమాన్ని అందించే మేనిఫెస్టో
- ఆత్మకూరు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

**సంగం:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెయ్యగలిగిందే చెబుతారని, ఒకసారి చెప్పాడంటే తప్పకుండా అమలు చేస్తారని, అందుకు అనుగుణంగా మరింత సంక్షేమాన్ని అందించేలా వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను ప్రజల కోసం విడుదల చేశారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. సంగం మండలం వెంగారెడ్డిపాళెంలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టోపై ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తీసుకొచ్చిన సంస్కరణలే సత్ఫలితాలనిస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి, పేదరికం నిర్మూలన కోసం ముఖ్యమంత్రి ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ విడుదల చేసిన మేనిఫెస్టోలో అమ్మఒడి పథకం లబ్ధిని రూ.15 వేల నుంచి రూ.17 వేలకు పెంచారని, పింఛన్ నగదు రెండు విడతల్లో రూ.3,500 వరకు, నేతన్న నేస్తం పథకం కింద లబ్ధిదారులకు రూ.1.20 లక్షల నుంచి రూ.2.40 లక్షల వరకు పెంచనున్నట్లు ప్రకటించారని తెలిపారు. అలాగే డ్వాక్రా మహిళలకు రుణాలు, కాపు నేస్తం, వైఎస్సార్ చేయూత, ఈబీసీ నేస్తం, వాహనమిత్ర తదితర పథకాల ప్రయోజనాన్ని పెంచుతూ మేనిఫెస్టోలో ప్రకటించినట్లు తెలిపారు. ముఖ్యంగా స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి నియోజకవర్గంలో ఒక హబ్ ఏర్పాటు చేస్తామని చెప్పారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి వచ్చాక రానున్న ఐదేళ్లలో ఆత్మకూరు నియోజకవర్గంలో హైలెవల్ కెనాల్ నిర్మాణం పూర్తి, నారంపేట ఇండస్ట్రియల్ పార్కులో పరిశ్రమల ఏర్పాటు, బద్వేల్-కృష్ణపట్నం పోర్టు రోడ్డు నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులను పూర్తి చేసేలా తాము కృషి చేస్తామని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు రావుల లక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, మాజీ కన్వీనర్ కంటాబత్తిన రఘునాథరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు మధుసూదన్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పందిళ్లపల్లి శివకుమార్‌రెడ్డి, సూరి మదన్‌మోహన్‌రెడ్డి, నాయకులు గుండాల బాలచంద్రారెడ్డి, బాలానాయుడు, కూరపాటి ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలనకే ప్రజల ఆశీస్సులు



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



బీజేపీ నాయకుడు జయశంకర్‌ను వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

- ఆత్మకూరు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

**సంగం:** పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పాలన కొనసాగించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల ఆశీస్సులు మెండుగా ఉన్నాయని, సంక్షేమాన్ని మరింత పెంచి అందించేందుకు శనివారం మేనిఫెస్టోను విడుదల చేసి బంగారు భవిష్యత్‌కు బాటలు వేశారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం సంగం మండలం వెంగారెడ్డిపాళెం, మర్రిపాడు, జంగాలకండ్రిక, కోలగట్ల గ్రామాల్లో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన ఆయనకు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల జగనన్న పాలనలో ఆయా గ్రామాల ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి గ్రామస్తులకు వివరించారు. అలాగే రానున్న ఐదేళ్లలో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించి అభివృద్ధి పనులన్నింటినీ పూర్తి చేస్తామని తెలిపారు. జగనన్న తాను చెయ్యగలిగిందే ప్రజలకు చెబుతారని, చెప్పింది తప్పక నెరవేరుస్తారని, ఇది అందరి నమ్మకమని తెలిపారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి నెల్లూరు ఎంపీగా వి.విజయసాయిరెడ్డిని, ఆత్మకూరు ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**వైఎస్సార్‌సీపీలో చేరికలు**

సంగం మండలంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి సమక్షంలో పలు పార్టీలకు చెందిన నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. బీజేపీ నాయకుడు ఆదూరు జయశంకర్, పడమటిపాళేనికి చెందిన నాయకులతోపాటు ఎస్‌వీఆర్‌పురానికి చెందిన సుబ్బయ్య ఆధ్వర్యంలో పలువురు యువకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే వారికి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమాన్ని మెచ్చి, అభివృద్ధి చేస్తారని భావించి మా వెంట నడిచేందుకు వచ్చిన ప్రతి ఒక్కరినీ సాదరంగా ఆహ్వానిస్తున్నామని, పార్టీలో చేరిన వారికి సముచితస్థానం కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, మాజీ కన్వీనర్ కంటాబత్తిన రఘునాథరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రావుల లక్ష్మీప్రసాద్‌గౌడ్, జేసీఎస్ కన్వీనర్ ముడి మల్లికార్జునరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దేవసహాయం, సర్పంచ్‌లు సురేష్, మానికల చందన్‌కుమార్, నాయకులు మోహన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఫణి, బాలానాయుడు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభిమానంతోనే వైఎస్సార్‌సీపీలోకి చేరికలు

- ఆత్మకూరు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

**మర్రిపాడు:** గత ఐదేళ్లుగా రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలన అందించిన వైఎస్సార్‌సీపీపై అభిమానంతోనే అభిమానంతోనే ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తెలిపారు. శనివారం ఏఎస్‌పేట మండలం గుడిపాడుకు చెందిన టీడీపీ నాయకులు మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రతి ఒక్కరూ నమ్మకం కలిగి ఉన్నారని, అందుకే ప్రజలు వైఎస్సార్‌సీపీకి అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ నాయకుడు వెంకటేశ్వర్లురెడ్డి, ఏఎస్ పేట మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## సెమిస్టర్ ఫలితాల్లో జెనెక్స్ సత్తా



**నెల్లూరు(అర్బన్):** విక్రమ సింహపురి వర్సిటీ విడుదల చేసిన ఎంబీఏ, ఎంసీఏ రెండో సెమిస్టర్ ఫలితాల్లో జెనెక్స్ విజన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, టెక్నాలజీ కళాశాల విద్యార్థులు సత్తా చాటారని ఆ కళాశాల డైరెక్టర్లు వెంగళరెడ్డి, కొండలరావు తెలిపారు. ముత్తుకూరు రోడ్డు, పార్థసారధినగర్‌లోని జెనెక్స్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శనివారం వారు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంసీఏ విభాగంలో గోపిశ్రీ, మణికంఠ, వరప్రసాద్ 9.29 సీజీపీఏ సాధించారని తెలిపారు. ఎంబీఏ, ఎంసీఏలలో ఎక్కువ మంది విద్యార్థులు 80శాతానికిపైగా మార్కులతో ఉత్తీర్ణత సాధించారని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస తేజ పాల్గొన్నారు.

## నైపుణ్య కోర్సులతో ఉపాధి



**నెల్లూరు(అర్బన్):** నైపుణ్య కోర్సులను పూర్తి చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు పొందవచ్చని డీకేడబ్ల్యూ కళాశాల ప్రిన్సిపల్ గిరి తెలిపారు. వృక్ష శాస్త్రంలో ఎకో ఫ్రెండ్లీ పరికరాల తయారీ కోర్సులో 30 మంది, పుట్టగొడుగుల పెంపకం కోర్సులో మరో 20 మంది విద్యార్థినులు శిక్షణ పూర్తి చేశారు. వీరికి కళాశాలలో శనివారం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గిరి మాట్లాడుతూ ఇలాంటి కోర్సులను పూర్తి చేసే వారు సొంతంగా స్టార్టప్ కంపెనీలను ప్రారంభించి ఉత్పత్తి చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రమణరావు, వృక్ష శాస్త్ర విభాగాధిపతి రాజరాజేశ్వరి, అధ్యాపకుడు ఉమాశంకర్‌రాజు పాల్గొన్నారు.

# మెరుగైన సంక్షేమం, అభివృద్ధి



ప్రచారం నిర్వహిస్తున్న నేహారెడ్డి

**నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట):** సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపిస్తే రానున్న ఐదేళ్లలో మెరుగైన సంక్షేమం, అభివృద్ధి అందిస్తారని వైఎస్సార్‌సీపీ నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి అన్నారు. శనివారం ఆమె తన తండ్రికి మద్దతుగా నగరంలోని 6వ డివిజన్ శెట్టిగుంటరోడ్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తన తల్లి సునందరెడ్డి, స్థానిక కార్పొరేటర్ మద్దినేని మస్తానమ్మ, డివిజన్ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి శ్రీధర్‌తో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నెల్లూరుకు పరిశ్రమలను తీసుకొచ్చి స్థానికులకు 70 శాతం ఉద్యోగావకాశాలు కల్పించేలా, నెల్లూరును గ్రీన్‌సిటీగా రూపొందించేలా తన తండ్రి విజయసాయిరెడ్డి ప్రత్యేక ప్రణాళికను రూపొందించారని వివరించారు. త్వరలో జరిగే ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా ఖలీల్‌అహ్మద్‌ను గెలిపించాలని కోరారు. పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు మొయిళ్ల గౌరి, రాష్ట్ర మహిళా విభాగం సెక్రటరీ హిమబిందు, కర్తం జ్యోతి, పద్మావతి పాల్గొన్నారు.

# రేపు ప్రపంచ నృత్య దినోత్సవం

**నెల్లూరు(బృందావనం):** కేతా అంకులు మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో నగరంలోని నర్తకి సెంటర్‌లో ప్రపంచ నృత్య దినోత్సవాన్ని సోమవారం నిర్వహించనున్నట్లు అభినవ ఘంటసాల పాటూరు శ్రీనివాసులు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఆహ్వానపత్రికలను శనివారం రాత్రి నర్తకిసెంటర్‌లో కళాకారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాటూరు శ్రీనివాసులు మాట్లాడుతూ కళలు, కళాకారులను ప్రోత్సహించేందుకు కేతా సుబ్బారావు చేపడుతున్న కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం, ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జయప్రకాష్, ఎస్ మురళీమోహన్‌రావు, సీహెచ్ ప్రసాద్‌బాబు, సత్యం, ప్రసాద్, రమేష్, శ్రీనివాసులు,మహేష్, రాము,షఫీ పాల్గొన్నారు.

# నూర్‌బాషా భవన నిర్మాణానికి కృషి

- ఆత్మీయ సమావేశంలో వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి



మాట్లాడుతున్న ఎంపీ విజయసాయిరెడ్డి

**నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట):** నెల్లూరులో నూర్‌బాషాలకు ప్రత్యేక భవన నిర్మాణంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి అన్నారు. నగరంలోని ఓ కల్యాణ మండపంలో శనివారం నిర్వహించిన నూర్‌బాషాల ఆత్మీయ సమావేశానికి విజయసాయిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నూర్‌బాషాల సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని వివరించారు. నగరంలో నూర్‌బాషా భవనం నిర్మించే బాధ్యత తనదేనన్నారు. నూర్‌బాషాలకు ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి తన వంతు కృషి చేసేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని కోరారు. నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్‌అహ్మద్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, పార్టీ నాయకులు సన్నపురెడ్డి పెంచలరెడ్డి, మనుక్రాంత్‌రెడ్డి, నూర్‌బాషా జిల్లా అధ్యక్షుడు ఎస్కే సలీం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కే మీరా సాహెబ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారాయణ నామినేషన్ చెల్లదు

- తప్పుడు వివరాలతో అఫిడవిట్
- నామినేషన్ రద్దుకు ఈసీకి ఖలీల్ ఫిర్యాదు
- వైఎస్సార్‌సీపీ జాతీయ అధికార ప్రతినిధి కనుమూరి రవిచంద్రారెడ్డి

**నెల్లూరు(దర్గామిట్ట):** టీడీపీ నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి నారాయణ అఫిడవిట్‌లో తప్పుడు వివరాలు ఇచ్చారని, ఆయన నామినేషన్ చెల్లదని వైఎస్సార్‌సీపీ జాతీయ అధికార ప్రతినిధి కనుమూరి రవిచంద్రారెడ్డి తెలిపారు. మాగుంట లేఅవుట్‌లోని జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నారాయణ విద్య, వైద్యాన్ని వ్యాపారంగా మార్చి అక్రమంగా సంపాదించారని ఆరోపించారు. తన ఆసుపత్రి, మెడికల్ కళాశాలలో లోకేశ్‌కు 50 శాతం వాటి ఇచ్చి అక్రమ సంపాదన చేసిన వ్యక్తి నారాయణ అన్నారు. నారాయణ ఆస్పత్రిలో ఎన్నో దురాగతాలు ఉన్నాయని, కరోనా సమయంలో బెడ్లు సైతం అమ్ముకున్నారని ఆరోపించారు. ఠాగూర్ సినిమా తరహాలో రోగులు మరణించినా బతికున్నట్లు నమ్మించి లక్షలు దండుకున్నారని, ఈ విషయంలో గొడవలు జరిగింది వాస్తవమా..కాదా అని ప్రశ్నించారు. ఈ విషయంపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. నారాయణకు ఇందిర భార్య కాదా, ఆమె కుమార్తె శారాణికి ఆయన కన్యాదానం చేయలేదా అని ప్రశించారు. కుటుంబ సభ్యుల వివరాలను దాచిపెట్టి తప్పుడు అఫిడవిట్ సమర్పించిన నారాయణ నామినేషన్ చెల్లదని వైఎస్సార్‌సీపీ నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్‌అహ్మద్ ద్వారా రాష్ట్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.